నిజామాబాద్ | కామారెడ్డి
వార్త

# గంగుల గరంగరం

- రంగంలోకి మంత్రి కమలాకర్
- సీఎంఆర్ అందజేతపై ఆగ్రహం
- ఉమ్మడి నిజామాబాద్ పై ప్రత్యేక దృష్టి
- ఆకస్మిక తనిఖీలకు ఆదేశాలు
- తాట తీయాలని హుకుం
- అక్రమ మిల్లర్లు బ్లాక్ లిస్టులోకే
- బినామీలపై కొరడా
- మిల్లర్ల గుండెల్లో గుబులు

**నిజామాబాద్ ప్రతినిధి – ప్రభాతవార్త**

మంచి మాటలకు చింతకాయలు రాలవనేది సామెత.... ఎన్నిసార్లు హెచ్చరించిన రైస్ మిల్లర్ల తీరు మారక పోవడం.... కస్టమ్ మిల్లింగ్ రైస్ అందజేతలో ఆలస్యం చేయడం.. అక్రమాలు హద్దులు దాటడం.... కేంద్ర ప్రభుత్వం ముందు రాష్ట్ర పరువు గంగలో కలవడంతో... తెలంగాణ ప్రభుత్వం కన్నెర్ర చేసింది... బాధ్యులైన రైస్ మిల్లర్ల తాటా తీయాలని నిర్ణయించింది...ఆకస్మిక దాడులతో హడలెత్తించేలా ప్రణాళికలు సిద్ధం చేసింది...ముప్పేట దాడులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. అక్రమార్కులపై ఉక్కు పాదం మోపాలని సాక్షాత్తూ పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు... దీంతో ఉమ్మడి జిల్లాలోని రైస్ మిల్లర్ల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.

**45రోజుల్లోనే ఇవ్వాల్సినా:**

ప్రతి వర్షాకాలం సీజన్ లో కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యం సేకరిస్తారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఈ ధాన్యాన్ని సేకరిస్తుంది. ఇలా సేకరించిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలిస్తారు. ఈ ధాన్యంతో కస్టం మిల్లింగ్ రైస్ కింద తిరిగి ప్రభుత్వానికి అప్పగించాలని, క్వింటాలు ధాన్యానికి 70 కిలోల బియ్యం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశిస్తుంది. రైస్ మిల్లర్లు ఇచ్చిన బియ్యాన్ని ఎఫ్‌సిఐ గోదాములకు తరలిస్తుంది. కేంద్ర ప్రభుత్వానికి రైస్ మిల్లర్లకు మధ్యవర్తిగా ఇదంతా చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం కమీషన్ కొంత మొత్తాన్ని అందజేస్తుంది. ఎఫ్ సీ ఐ గోదాముల్లో నిల్వ చేసిన బియ్యాన్ని కేంద్ర ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు సబ్సిడీ బియ్యంగా అందజేస్తుంది. ఇక్కడే రైస్ మిల్లర్ల ఇష్టారాజ్యంతో సీఎంఆర్ అందజేత నవ్వులపాలు అవుతుంది.

**అక్రమాల కోసమే తాత్సారం:**

గత వర్షాకాలం సీజన్ డిసెంబర్ మాసంలో సీఎంఆర్ కోసం రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం సేకరించింది. ఉమ్మడి జిల్లాలో సుమారు ఆరు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సీఎంఆర్ కోసం రైస్ మిల్లులకు తరలించింది. 45 రోజుల్లో మిల్లింగ్ చేసి, సీఎంఆర్ అందించాలని ఆదేశించింది. ఇక్కడే మిల్లర్లు అక్రమాలకు పాల్పడ్డారు. సీఎంఆర్ కింద మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని బహిరంగ మార్కెట్లో అమ్మేసుకున్నారు. మరికొందరు బ్యాంకుల్లో తనఖా పెట్టి లోన్లు తీసుకున్నారు. ఇంకొందరు బియ్యం గా మార్చి బహిరంగ మార్కెట్లో అధిక ధరలకు అమ్మేసుకున్నారు. సిఎంఆర్ అందించాల్సిన చోట చేతులెత్తేశారు. రకరకాల సాకులు చెబుతూ తాత్సారం చేస్తున్నారు. రేషన్ రీసైక్లింగ్ బియ్యం, నాసిరక బియ్యం సమకూర్చి సీఎంఆర్ కింద అందించేందుకు కుట్రలు చేస్తున్నారు. అందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం హెచ్చరించిన, సీఎంఆర్ అందజేతకు ఇప్పటికే నాలుగు సార్లు గడువు పెంచిన, కామారెడ్డి జిల్లాలో కేవలం 53 శాతం, నిజామాబాద్ జిల్లాలో 80శాతం మాత్రమే సీఎంఆర్ అందించారు. నవంబర్ 30ననే సీఎంఆర్ గడువు ముగిసినా, కామారెడ్డి జిల్లాలో 47శాతం, నిజామాబాద్ జిల్లాలో 20 శాతం సీఎంఆర్‌ను మిల్లర్లు అందించాల్సి ఉంది. అధికారుల నిర్లక్ష్యం, ప్రజా ప్రతినిధుల పెత్తనం కలగలిసి 100శాతం లక్ష్యాన్ని సాధించలేకపోతున్నారు.

**నివేదికలతో ముందుకు:**

క్షేత్రస్థాయిలో ప్రజా ప్రతినిధుల జోక్యం, అధికారుల వైఫల్యం, మిల్లర్ల అక్రమాలను గమనించిన రాష్ట్ర ప్రభుత్వం చర్యలకు పూనుకుంది. ఇప్పటికే ఇంటెలిజెన్స్ ద్వారా నివేదికలు తెప్పించుకుంది. అక్రమార్కుల వైఖరితో కేంద్రం వద్ద రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుండడంతో కఠిన చర్యలకు సిద్ధమైంది. అందులో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు సాక్షాత్తు పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ గత నెల 25న హైదరాబాదులోని ఎంహెచ్‌ఆర్‌డిలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. పౌరసరఫరాల శాఖ అది. కారు లకు గట్టిగానే తలంటారు. స్వయంగా తానే రంగంలోకి దిగి, ప్రతి జిల్లాలో ఆకస్మిక తనిఖీలు చేస్తానని హెచ్చరించారు. సీఎం ఆర్ లక్ష్యాన్ని చేరని రైస్ మిల్లులను బ్లాక్ లిస్టులో పెట్టాలని స్పష్టంగా ఆదేశాలు ఇచ్చారు. బినామీ రైస్ మిల్లుల భాగో తాలను వెలికి తీయాలని, మనుగడలోలేని రైస్ మిల్లుల జాబితా తయారు చేయాలని, అక్రమార్కులకు ధాన్యం అలా ట్మెంట్ నిలిపివేయాలని స్పష్టమైన ఆదేశాలను జారీ చేశారు. దీంతో అక్రమార్కులైన రైస్ మిల్లర్లలో భయం మొదలైంది. ఎప్పుడు, ఏ రూపంలో ప్రత్యేకమైన టీంలు దాడి చేస్తాయోనని భయ పడుతున్నారు. తమను తాము కాపాడుకునేందుకు త మతో చేతులు కలిపిన ప్రజాప్రతినిధుల పంచన చేరు తున్నారు. కాపాడమని శరణ వేడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అక్రమార్కులకు కొందరు ప్రజాప్రతినిధులు అభయం ఇవ్వడం విస్తుగొల్పుతోంది. స్థానిక అధికారులు సైతం దాడుల సమాచారాన్ని ముందుగానే తెలియజేస్తామనే హామీ మిల్లర్లకు ఇ స్తున్నారనే ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో వరి ధాన్యం దిగుబడులకు ప్రసిద్ధి చెందిన ఉమ్మడి నిజామా బాద్ జిల్లాలో మంత్రి గంగుల కమలాకర్ ఆకస్మిక తనిఖీలు చే యాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. లేదంటే అక్రమార్కులు మరింతగా రెచ్చిపోవడం ఖాయం. ఏం జరుగుతుందో చూడాలి మరి.

## బీపీ, షుగర్ పేషంట్లకు మందుల కిట్లు పంపిణీ

**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**



బుధవారం రోజు ఐదో వార్డులో ఆరోగ్య కేంద్రంలో కెసిఆర్ ఇస్తున్నటువంటి బీపీ ,షుగర్ పేషెంట్లకు మందుల కిట్లను ఈరోజు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐదవ వార్డ్ కౌన్సిలర్ బండారి ప్రసాద్ మరియు హెల్త్ సెంటర్ మేడం ఆశ వర్కర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ప్రసాద్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి బీపీ ,షుగర్ పేషెంట్లకు మందుల కిట్లను అందజేయడం జరిగి నది. అలాగే ఈ మందుల కిట్లను బీపీ షుగర్ ఉన్న పేషెంట్లు కచ్చితంగా తీసుకోవాలని ఐదవ వార్డ్ కౌన్సిలర్ బండారి ప్రసాద్ తెలిపారు.

## ఆరోగ్య ఉపకేంద్రాన్ని పరిశీలించిన అధికారి

**ప్రభాతవార్త, భీంగల్**



భీంగల్ మండలంలోని ఆర్మూర్ సబ్ యూ నిట్ అధికారి సాయి అన్నారు ఈ సందర్భంగా ఆయన భీంగల్ పిహెచ్‌సి పరిధిలోని గోన్ గోప్పుల ఆరోగ్య ఉప కేంద్రాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచు కోవాలని మంచి నీటి నిలువలను వారానికి ఒక్కసారి శుభ్రంగా కడుక్కొని ఆరబెట్టిన తర్వాత తిరిగి నీళ్లను పట్టుకోవాలని సూచించారు ఇంటి పరిసరాలలో కొబ్బరి చిప్పలను ఖాళీ డబ్బులను వాడని కూలర్లను ఉంచుకోరాదని తెలియజేశారు దీనివల్ల డెంగ్యూ దోమ వృద్ధి చెందకుండా అరికట్టవచ్చన్నారు ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు మారుతి, జక్కుల మోహన్, శోభ, గజన్లాల్ ఎం ఎల్ హెచ్ పి మౌనిక ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందల్వాయి మండలంలో రాజకీయం రసవత్తరం..?

- ◆మునుగోడు తరహా ఎన్నికలు వస్తే నిజామాబాద్ రూరల్‌లో పరిస్థితి ఏంటి..?
- ◆మారుతున్న రాజకీయ పరిణామాలతో సతమతం..?
- ◆టిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీలలో నాయకుల సమన్వయ లోపం..!
- ◆వివిధ పార్టీలలో ఎవరికి వారే రారాజుగా చలామణి
- ◆అదినాయకుల అండదండలతోనే ఈ తతంగం

**ప్రభాతవార్త, ఇందల్వాయి:**

ఇందల్వాయి మండలంలోని రోజు రోజుకు మారుతున్న రాజకీయ పరిణామాలతో నాయకులలో ఆందోళనలు నెలకొనే పరిస్థితులు మెండుగా ఉన్నాయని రాజకీయ అనుభవ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు.రాష్ట్రంలో సైతం మునుగోడు ఉప ఎన్నిక రాజకీయం వేడెక్కి రసవత్తరంగా మారుతున్న విషయం తెలిసిందే. ఏ పార్టీ వారు.. ఏ పార్టీని వీడి.. ఏ పార్టీలోకి చేరుతారోనని రాజకీయ నాయకులు తలలు పట్టుకుంటున్నారు. ఇందల్వాయి మండలంలో టిఆర్ఎస్, బిజెపి,కాంగ్రెస్,పార్టీలలో సీనియర్ నాయకులు నుండి క్రిందిస్తాయి కార్యకర్తల వరకు సమన్వయ లోపం లేకనే కొందరు నాయకులు అసంతృప్తులుగా ఉన్నట్లు సమాచారం. ఎప్పుడు ఏ క్షణంలో.. ఏ పార్టీనీ వీడి.. ఏ పార్టీలలో చేరుతారోనని ఎవరికి అంతుపట్టడం లేదు.మరోపక్క వివిధ పార్టీలలో ఆదినాయకుల దగ్గర అండదండాలు ఉన్నాయో వారే రారాజులుగా చలామణిగా అవుతున్నారని వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు నుండి పెద్ద మొత్తంలో విమర్శలు ఉన్నాయని వినికిడి.

## పాఠశాలకు ఉచిత గ్రీన్ బోర్డులు అందజేత

**కమ్మర్‌పల్లి, ప్రభాతవార్త :**




పనిచేసిన పాఠశాలకు చేయూత నివ్వడం మరింత ఆనందం ఇస్తుందని రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు మధు సూదన్ రెడ్డి అన్నారు. మండలంలోని హాసకొత్తూర్ ఉన్నత పాఠశాలకు రూ.12 వేలు విలువ గల మూడు గ్రీన్ బోర్డులను బుధవారం రోజున అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, పనిచేసి పదవి విరమణ పొందిన పాఠశాలకు చేయూతనిచ్చే అవకాశం రావడం ఆనందమన్నారు.మండలంలో అత్యున్నత ఫలితాలు సాధించి అధిక మొత్తంలో 10 జీపీఏ పాయింట్లు సాధించాలని ఆయన విద్యార్థులకు సూచించారు.మండల విద్యాధికారి ఆంధ్రయ్య,ఉప సర్పంచ్ రాజేశ్వర్ మాట్లాడుతూ పదవి విరమణ పొందిన కూడా ప్రభుత్వ పాఠశాలకు చేయూతనివ్వడం అభినందనీయమని అన్నారు. కోరిన వెంటనే పాఠశాలకు గ్రీన్ బోర్డులు అందించిన మధు సూదన్ గార్కి ప్రధానోపాధ్యాయులు కృష్ణ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల తరపున మధుసూదన్ రెడ్డికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రజితనరేందర్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ శ్రీనివాస్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బద్దం రాకేష్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కిరణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాల్కొండలో బ్రహ్మంగారి కళ్యాణం

**బాల్కొండ, ప్రభాతవార్త**



బాల్కొండ నీయోజిక వర్గ కేంద్రంలో విశ్వ బ్రాహ్మణులు కలసి శ్రీ పోతు లూరి వీరబ్రహ్మం గారి కళ్యాణం బుదవారం ఘనంగా నిర్వహించారు.ఉదయం నుండే మంత్రోచ్చారణ కల్యాణాన్ని తిలకించేందుకు వివిధ గ్రామాల నుండి భక్తులు హాజరైనారు. కల్యాణ అనంతరం భక్తులకు అన్న దానాన్ని నిర్వ హించామని ఆలయఅధ్యక్షులు ఏ.సుభాష్, తెలియజేశారు.కళ్యాణ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు యం.గంగాధర్, కార్యదర్శి ఏ.సుదర్శన్,ఉప కార్యదర్శి ఏ.సుధాకర్,కోశాధికారి హమ్మండ్లు, మరియు శ్రీ మధ్ వీర బ్రహ్మం గారి సేవకులైన గోల్డ్ షాప్ రమేష్,జిల్లా విశ్వ హిందు పరిషద్ కార్యనిర్వాహక ఉపాధ్యక్షులు కత్రజి నరేందర్,పెయింటర్ దామో దర్,పలువురు పాల్గొన్నారు.

## విద్యాకమిటీ ఎన్నిక



**డిచ్‌పల్లి, ప్రభాతవార్త**


డిచ్‌పల్లి మండలంలోని బుధవారం రోజున ఘనపూర్ ప్రభుత్వ పాఠశాల లో విద్యాకామిటిని ఎన్నుకోవడం జరిగింది 6 7 8 తరగతిలో 80 మంది విద్యార్థులు ఉన్నారు కానీ 20 మంది విద్యార్థుల తల్లితండ్రులు వచ్చారు ఇలా ఉంటే పాఠశాల అభివృద్ధి ఎలా కాబట్టి పిల్లల తల్లితండ్రులు %ఎణజ% యువకులు అందరు కూడా అప్పుడపుడు స్కూల్ కి వెళ్లాలని మనవి ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెడ్మాస్టర్ టీచర్లు గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ



**బాన్సువాడ డిసెంబర్ 7 ప్రభాతవార్త**


బాన్సువాడ మండలం బాన్సువాడ మండలం పరిధిలోని తాడ్కోల్ గ్రామం లోని ప్రాథమిక ఉన్నత పాఠశాల లను బాన్సువాడ ఎంపిపి శ్రీమతి దొడ్ల నీరజా వెంకట్ రామ్ రెడ్డి బాన్సువాడ జెడ్పీటీసీ శ్రీమతి పద్మ గోపాల్ రెడ్డి తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసిన ఈ సందర్భంగా అక్కడ మధ్యాహ్నం భోజనం నాణ్యత, మెను ప్రకారం విద్యార్థులకు పెడుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పాటశాల తరగతి గదులు, వంట గది, పాటశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని పాటశాల సిబ్బందినీ ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు గ్రామ సర్పంచ్ శ్రీమతి కుమ్మరి రాజమణి రాజు , ఎంపిటిసి శ్రీమతి ఇందిరా రాజు, గ్రామ పంచాయితీ కార్యదర్శి ప్రశాంతి, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## జగిత్యాలకు తరలిన నాయకులు

**మెండోర ప్రభాత వార్త:**

మెండోరా మండల కేంద్రం జగిత్యాలో జరిగే సి ఎం కేసీఆర్ సభ కు మెండోర మండల కేంద్రం నుండి నాయకులు తరలివెళ్లారు.మంత్రి ప్రశాంత్ రెడ్డి నాయకత్వంలో జడ్పిటిసి తలారి గంగంధర్,మెండోర ఉప సర్పంచ్ మచ్చర్ల రాజా రెడ్డి , మెండోర మండల గ్రామ శాఖ అధ్యక్షుడు మిట్టపల్లి మోహన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి బొల్లాపల్లి నవీన్ గౌడ్, రైతు మండల అధ్యక్షుడు ముస్కు పెద్ద సాయ రెడ్డి , సావేల్ పీఏ సి ఎస్ చెర్మాన్ మచ్చర్ల రాజా రేడ్డీ,మండల యూత్ అధ్యక్షుడు సామ ముత్యం ,కార్యకర్తలు ,తదితరులు తరలివెళ్లారు.



## ఆయిల్ ఫామ్ పంటసాగుపై అవగాహన

**బాల్కొండ, ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని చిట్టాపూర్ గ్రామపంచాయతీ లో రైతులకు ఉద్యానవన వ్యవసాయ ఉపాధి హామీ పంచాయతీరాజ్ శాఖల ఆధ్వర్యంలో ఆయిల్ పాం పంట సాగుపై అవగాహన సమావేశాన్ని నిర్వహించడం జరిగినట్లు మండల వ్యవసాయ అధికారి మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఆయిల్ పామ్ పంట సాగు కొరకు ఎస్సీ, ఎస్టీలకు 100% రాయితీ సన్న కారు చిన్న రైతులకు 90 శాతం రాయితీ, ఇతర రైతులకు 80 శాతం రాయితీపై మొక్కలను మరియు డ్రిప్పును అందజేస్తుందని తెలిపారు. ఆయిల్ పామ్ పండించే రైతులకు అంతర్ పంటల సాగు కింద రైతులకు ప్రత్యేకంగా రాయితీని ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. ప్రభుత్వము ఆయిల్ ఫామ్ మొక్కలు నాటుకోవడానికి గుంతలు తీయడానికి నీరు పోసి కాపాడుకునే దానికి ఉపాధి హామీ ద్వారా మొక్కకు ఆర్థిక సహాయం చేస్తుందని ఏపీవో ఇందిర గారు తెలిపారు. ఉద్యానవన శాఖ అధికారి రోహిత్ మాట్లాడుతూ పామాయిల్ పంట సాగు వలన ఎకరానికి నికరంగా లక్ష రూపాయల ఆదాయాన్ని సంవత్సరానికి పొందవచ్చని తెలిపారు ప్రభుత్వ రాయితీని సద్వినియోగం చేసుకొని ఆయిల్ పామ్ పంట సాగుతో అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాల్సిందిగా కోరడం జరిగింది. పీఎం కిసాన్ ఈ కేవైసీ ద్వారా నగదు పొందుతున్న రైతులు తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి మహేందర్ రెడ్డి కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో గోవర్ధన్ గౌడ్ వెంకటేశ్వర్లు, గ్రామ రైతుబంధు కోఆర్డినేటర్ శ్రీనివాస్ గౌడ్, న్యావనంది సాయన్న, ఏఈఓ నిహారిక, గ్రామ సెక్రెటరీ శ్రీధర్,%ఎ=ూ% రాజేశ్వర్ , రైతులు పాల్గొన్నారు.

## స్వర్ణోత్సవ సభ పోస్టర్ల ఆవిష్కరణ

**ముప్కాల్, ప్రభాతవార్త**



ఈనెల 10వ తేదీన నిజామాబాద్ లో జరగబోయే తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టి యు 50 ఏళ్ల స్వర్ణోత్సవ సభ గోడ ప్రతులను ముప్కాల్ గల టెలిఫోన్ కంపెనీ బీడీ ఫ్యాక్టరీ వద్ద ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముత్తన్న మాట్లాడుతూ తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ అనేక పోరాటాలు చేసి కార్మికులకు అనేక విజయాలను సాధించి పెట్టిందని కూలి రేట్ల పెంపు ఆకు తంబాకు ఫ్యాకర్లు బీడీ రంగంలో పనిచేసే ఇతర కార్మికుల హక్కుల కోసం పోరాడుతూ వారి శ్రమకు తగిన ప్రతిఫలం కోసం ఉద్యమించిన యూనియన్ పదవ తేదీ నాటికి ఆవిర్భవించి 50 ఏళ్లు అవుతున్నదని ఈ నేపథ్యంలో స్వర్ణోత్సవ సభల విజయవంతానికి బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరు తమ ఆర్థిక హార్దిక సహకారాన్ని అందిస్తూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు అట్లాగే యూనియన్ పేరు చెప్పుకొని అనైతిక అక్రమ పద్ధతుల్లో సంపాదించుకొని యాజమాన్యాల జేబు సంస్థగా ఉంటూ కార్మికులకు అది చేస్తాను ఇది చేస్తామని చెబుతూ డబ్బులు దండుకుంటు చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకునే బాపతు వ్యక్తులతో జాగ్రత్త వహించాలని కార్మికులకు వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నజీర్ మనోజ్ శ్రీనివాస్ కిషన్ దేవదాస్ లక్ష్మి ప్రవళిక పాల్గొన్నారు.

## కెసిఆర్ సభకు తరలిన నాయకులు





**ప్రభాతవార్త, భీంగల్**

నిజామాబాద్ జిల్లా భీమ్గల్ మండలంలోని టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు జగిత్యాల జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లా సమీకృత కలెక్టర్ భవనానికి జిల్లా టిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించడానికి మెడికల్ కాలేజీ శంకుస్థాపన చేయడానికి వస్తున్న సందర్భంగా మంత్రి ప్రశాంత్ రెడ్డి ఆదేశానుసారం భీంగల్ మండలం నుండి 70 బస్సులు మరియు కార్లు ఇంకా ఇతర వాహనాల ద్వారా 5000 మంది కార్యకర్తలను ఈ సభకు తరలించడం జరిగింది. ముఖ్యంగా కేసీఆర్ ఏపీలుపు ఇచ్చిన రైతులు, మహిళలు, యువకులు ఉత్సాహంతో సమావేశాలకు హాజరవడం చాలా సంతోషం ఎందుకంటే ఇప్పుడు వరి నాట్లు జోరుగా సాగుతున్న సందర్భంగా ముఖ్యంగా రైతులు ఈ సభకు పిలవగానే రావడం జరిగింది. ఈ సందర్భంగా భీంగల్ మండల రైతులకు, మహిళలకు, యువకులకు ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను బాల్కొండ నియోజకవర్గానికి ప్రశాంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రజలు అన్న గారెప్పుడు ఆదేశించిన ఎల్లవేళలా అందుబాటులో ఉండి ఏ కార్యక్రమాన్నైనా విజయవంతం చేయడం చూస్తే వచ్చే ఎన్నికల్లో మంత్రి ప్రశాంత్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయంగా కనిపిస్తుంది. ఈ కార్యక్రమానికి తరలి వెళ్లిన ముఖ్యులు... ఎంపీపీ ఆర్మూర్ మహేష్, జెడ్పిటిసి చౌటుపల్లి రవి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొనకంటి నరసయ్య, భీంగల్ సొసైటీ చైర్మన్ శివసారి నరసయ్య, జడ్పి కోఆప్షన్ మోయిజ్, రైతుబంధు మండల అధ్యక్షులు శర్మ నాయక్, నియోజకవర్గం సమన్వయ కమిటీ సభ్యులు కవిత గంగాధర్, పసుల ముత్తన్న, తుకాజి నాయక్, భీంగల్ పట్టణ అధ్యక్షుడు మల్లెల లక్ష్మణ్, భీంగల్ మున్సిపల్ చైర్మన్ కన్నె సురేందర్, పురాన్‌పేట గ్రామ సర్పంచ్ తోట శంకర్ ఎంపిటిసి సాయి ప్రసన్న పురం పేట గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు తరలి వెళ్లడం జరిగింది.

## జగిత్యాల్ తరలిన నాయకులు

**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**

బుధవారం రోజు ముఖ్యమంత్రి కేసీఆర్ సభకు చలో జగిత్యాల్ బహిరంగ సభకు ఎమ్మెల్యే జీవన్ అన్న సూచనలు మేరకు ఆర్మూర్ పట్టణంలో గల ప్రతివార్డు లో పెద్ద ఎత్తున ప్రజలను జగిత్యాల మహాసభకు తరలి వెళ్లడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి తమ తమ వార్డ్ కౌన్సిలర్లు దగ్గరుండి బస్సులలో వారితోపాటు జగిత్యాల్ కి వెళ్లి కేసీఆర్ సభను విజయవంతం చేయాలని కోరడం జరిగింది .ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పండిత్ వినిత పవన్ ,స్థానిక కౌన్సిలర్లు, పట్టణ టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు తమ తమ వార్డు ప్రజలు, మహిళలు హాజరు కావడం జరిగింది.

# ఊపిరి ఉన్నంతవరకు..

# ఆర్మూర్ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తా

## ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

**ఆర్మూర్ ప్రతినిధి ప్రభాతవార్త**



ఆర్మూర్ ప్రజలకు ధన్యవాదాలు తెలిపి నటువంటి ఎమ్మెల్యే జీవన్ రెడ్డి. నా మీద నమ్మకంతో రెండు పర్యాయములు గెలి పించి నేడు ఆర్మూర్ పట్టణమును అభివృద్ధి పథకంలో నిలపడానికి సహకరించిన టువంటి సీఎం కేసీఆర్కి నా యొక్క హృద యపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ నేను ఒక చిన్న గ్రామంలో జన్మించాను నా వెనుక అండదండలు లేవు నేనొక రైతు బిడ్డను చాలా కష్టపడి చదువుకొని ముందుకు సాగాను అలాంటి తరుణంలో తెలంగాణ ఉద్యమనే అంశం లేవనెత్తడంతో అప్పుడు పార్టీలో చిన్న స్థాయి కార్యకర్తగా ఉంటూ ఉద్యమంలో ఎంతో కష్టపడి ఉద్యమాలు చేపట్టినటువంటి నేను ఎటువంటి అంచనాలు లేకుండా ఆర్మూర్ నియోజకవర్గంలో అడుగుపెట్టాను. సీఎం కేసీఆర్ నా మీద నమ్మకంతో ఎమ్మెల్యే టికెట్ ఇచ్చినారు ఆ యొక్క నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి నేను పడినటువంటి కష్టానికి ప్రతిఫలం ఆర్మూర్ నియోజకవర్గం నన్ను రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించి ఆర్మూర్ పట్ట ణానికి బ్రాండ్ అంబాసిడర్గా నన్ను నిలిపారు. ఆర్మూర్ నియోజ కవర్గంలో ఉన్న టువంటి మాక్లూర్, నందిపేట్ మండలాలను కూడా అభివృద్ధి పథంలో నడిపిస్తూ నియోజకవర్గానికి ఇప్పటివరకు నూత నంగా మండలాలను ఏర్పాటు చేసిన ఘనత ఆయనకే చెందుతుందని మన ప్రసిద్ధి అయినా సిద్ధిలగుట్టను డెవలప్మెంట్ చేయడానికి అన్ని రకాలుగా సీఎం కేసీఆర్ సహాయ సహకారాలను అందించారు. ఒకప్పుడు సిద్ధిలగుట్ట పైకి ఎక్కడానికి నడవడానికి వెహికల్స్ వెళ్లడానికి వీలులేని పరిస్థితి అలాంటి సమయంలో నేను ప్రత్యేకమైన ఆలోచనతో నేడు సిద్ధిలగుట్ట పైకి ఎక్కడానికి నడవడానికి కాదు పెద్ద పెద్ద వెహికల్స్ తో వెళ్లడానికి సుందరంగా రోడ్లను వేయడం జరిగింది. అంతేకాదు సిద్దిలగుట్ట పైన పర్యాటక ప్రాంతముగా తీర్చిదిద్దడానికి అభివృద్ధి చేయడానికి కృషి చేసినటువంటి సీఎం కేసీఆర్ కి మా యొక్క ధన్యవాదాలు. ప్రతి సోమవారం సిద్ధిలగుట్ట పైన భోజనాలను సిద్ధపరచడానికి వచ్చిన టువంటి భక్తులకు ఖాళీ కడుపుతో వెళ్లకుండా అన్నం పరబ్రహ్మంతో సమానం కాబట్టి నాకు కలిగిన ఆలోచన వలన ఇప్పటికి 40 వారాలు పూర్తి చేసుకొని ప్రతి సోమవారం భక్తులందరికీ భోజనాలు ఏర్పాటు చేస్తున్నాను. ఒక్కప్పటి పాలనలో పాలకవర్గం కాంగ్రెస్ హయాంలో పట్టించు కోనటువంటి సిద్ధిలగుట్టను సీఎం కేసీ ఆర్ అండతో నేడు సిద్దుల గుట్టను ఆర్మూర్ పట్టణమునకు ఒక పర్యా టక ప్రదేశం గా మార్చడానికి మా యొక్క టిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని విషయాలలో అనేకమైన పథకాలతో ఈరోజు బీఆర్ఎస్ ను స్థాపించి మొదటి విజయాన్ని అందుకున్నటువంటి ఘనత మా యొక్క టిఆర్ఎస్ ప్రభుత్వంది. రాబోతున్న ఎలక్షన్లలో మా బిఆర్ఎస్ ప్ర భుత్వం అత్యధిక మెజారిటీతో గెలిచి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు వెళ్తాం .ప్రజలు మాపక్షంలో ఉన్నారు మా టిఆర్ఎస్, బిఆర్ఎస్ ,ప్రభుత్వాన్ని గెలిపించడానికి అహర్నిశలు కష్ట పడుతు న్నటువంటి మా టిఆర్ఎస్ నాయకులకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపి నటువంటి జిల్లా అధ్యక్షులు పియుసి చైర్మన్ ఆశన్నగారి జీవన్ రెడ్డి. ఆర్మూర్ పట్టణంలో వంద పడకల ఆసుపత్రిగా పేరు తీసుకొచ్చిన ఘన త మన సీఎం కేసీఆర్ ది. ఆర్మూర్ నియోజకవర్గంలో ఇంటింటికి నీటి సౌకర్యాన్ని సమ కూర్చినటువంటి ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వం. పెన్షన్ కావచ్చు, రైతు బంధు ,రైతు బీమా కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ ఇలాంటి ఎన్నో అద్భుతమైన పథకాలను తీసుకొచ్చినటువంటి ఘనత సీఎం కేసీఆర్ ది. లెదర్ పార్క్, గార్డెన్స్ దళిత బంధు ద్వారా ప్రతి ఒక్కరు తమ ఆదా యాన్ని పెంచే విధంగా మా ప్రభుత్వం చేసింది. నేడు మామూలుగా ఉన్నటువంటి వ్యక్తి దళిత బంధు వచ్చిన తర్వాత కూలి నుంచి యజమానిస్తాయికి చేరుకున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే అభివృద్ధి ఏ ప్రభుత్వ ధ్యేయం. మరోసారి మీ ముందుకు రాబోతున్న నన్ను దీవించి ఆర్మూర్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా గెలిపించండి.

## బాన్సువాడను జిల్లా కేంద్రంగా చేయాలని తాసిల్దార్కు వినపత్రం

**బాన్సువాడ డిసెంబర్ 7 ప్రభాతవార్త**



బాన్సువాడను జిల్లా కేంద్రంగా చేయాలని బుధవారం మద్నూర్ తాసిల్దార్కు వినతిపత్రం సమర్పించిన కాంగ్రెస్ నాయకులు. కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్గా మార్చడంతో పాటు, బాన్సువాడ ను కేంద్రాన్ని జిల్లాగా ప్రకటించాలని కోరుతూ మద్నూర్ మండలంలో అఖిలపక్ష నాయకులు స్థానిక తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. జుక్కల్ నియోజకవర్గం లో అత్యంత వెనుకబడిన మండలం మద్నూర్ కావడంతో పాటు గతంలో మద్నూర్ కు తాలూకా గుర్తింపు ఉన్నందున మద్నూర్ ,డివిజన్ గా ఏర్పాటు చేయాలంటూ అఖిలపక్ష నాయకులు వినతిపత్రం సమర్పించారు. కామారెడ్డి జిల్లాలో మద్నూర్ మండల కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్ గా మార్చాలని ప్రతిపాదన తెరపైకి వచ్చింది. కామారెడ్డి జిల్లాలో వెనుకబడిన నియోజకవర్గం అయినటువంటి జుక్కల్ నియోజకవర్గంలో చివరగా ఉన్న మద్నూర్ మండల కేంద్రంలో రెవెన్యూ డివిజన్ గా మార్చాలని అఖిలపక్ష నాయకులు స్థానిక తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. గతంలో మద్నూర్ తాలూకా ఉన్నందున అదే గుర్తింపు ఉండే విధంగా రెవెన్యూ డివిజన్ గా మార్చాలని తాసిల్దార్ కి ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. ఇక కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రం నుంచి దూరం భారం అవుతున్నందున బాన్సువాడ జుక్కల్ నియోజకవర్గంకు అందుబాటులో ఉన్న కారణంగా బాన్సువాడ ను జిల్లా కేంద్రాన్ని జిల్లాగా ప్రకటించాలని కోరుతూ తాసిల్దార్ కు వినతి పత్రం అందించారు. మద్నూర్ మండలంలో ప్రారంభమైన ఈ కార్యక్రమం జుక్కల్ నియోజకవర్గం లోని అన్ని మండలాలలో కూడా తాసిల్దార్లకు వినతిపత్రం ఇవ్వడంతో పాటు రెవిన్యూ డివిజన్ గా మార్చే అంశంపై అన్ని మండలాల నాయకుల నాయకులతో చర్చించి రెవిన్యూ డివిజన్ ను సాధించే వరకు విశ్రమించబోమని మద్నూర్ మండల కేంద్రానికి చెందిన అఖిలపక్ష నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాంసం ఇన్చార్జి కాసుల బాలరాజ్ బాన్సువాడ మండల అధ్యక్షుడు మంత్రి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## జగదాంబ దేవి ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు

**సిరికొండ, ప్రభాతవార్త**



మండలంలోని దుప్య తండా గ్రామపంచాయతీ లో గల జగదాంబ దేవి ఆలయ నిర్మాణానికి తన సొంత నిధుల నుండి 10 లక్షల రూపాయలు రురల్ ఎమ్మెల్యే, టీఎస్ ఆర్టీసీ చెర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్ మంజూరు చేశారు. బుధవారం రోజున హైదరాబాద్లో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా తాండా వాసులు కలిశారు. అనంతరం వారు ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్టీసీ చేర్మెన్ గోవన్న కి మరియు జపీటీసీ జగన్ అన్న కి రుణ పడి ఉంటామని గ్రామ ప్రజలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీఎస్ మండల యూత్ అధ్యక్షులు,తెరాస ఐటీ సెల్ మండల్ కన్వీనర్ మాలోత్ మహేందర్ నాయక్, పందిమడుగు గ్రామ మాజీ సర్పంచ్ ఏమాజీ నాయక్, గ్రామ రైతు సమితి అధ్యక్షులు మోహన్ నాయక్, జగదాంబ దేవి ఆలయ కమిటీ వైస్ చేర్మెన్ రాజు నాయక్,ఆలయ పూజారి ప్రకాష్ నాయక్, తెరాస నాయకులు రాజు నాయక్, గోవర్ధన్ నాయక్, ఉపేందర్ నాయక్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉచిత కోచింగ్ను వినియోగించుకోవాలి

### ఇంటర్ విద్యాధికారి రఘురాజ్

**బోధన్, డిసెంబర్07 ప్రభాతవార్త :**



నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఇచ్చే ఉచిత కోచింగ్ను విద్యార్థులు వినియోగించుకోవాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి రఘురాజ్ సూచించారు. బుధవారం బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మధుమాలాంచ జూనియర్ కళాశాలలను ఆకస్మికంగా సందర్శించారు. కళాశాల ఆవరణలో, అధ్యాపకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సైన్స్ గ్రూప్ విద్యార్థులకు, డిసెంబర్ నెల లోపు సిలబస్ పూర్తి చేయాలన్నారు. జిల్లా కేంద్రంలో జనవరి నుండి ఎంసెట్, ఐఐటి, జేఈఈ, నీట్ ల కొరకు ఉచిత కోచింగ్ కేంద్రం ప్రారంభించడం జరుగుతుందని రఘురాజ్ తెలిపారు. ఒక కళాశాల నుండి 50 మంది విద్యార్థులు ఉచిత కోచింగ్ పొందేలా, తగు చర్యలు చేపట్టాలని అధ్యాపకులకు ఆదేశించారు. కోచింగ్ పొందే విద్యార్థులకు ఉచిత భోజన వసతితో పాటు, పుస్తకాలను ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానోపాధ్యాయురాల్లు నిక్కత్ కౌసర్, కల్పన కుమారి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఘనంగా దత్త జయంతి



**ఎడపల్లి, ప్రభాత వార్త**

మండలంలోని ఠాణకలాన్ గ్రామంలో బుధవారం దత్త జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రతి సంవత్సరంలో భాగంగా ప్రతిఏటా పల్లకి సేవ, నామకరణము అన్న ప్రసాద వితరణ. గ్రామ పురవీధుల్లో శోబయాత్ర నిర్వ హిస్తారు. ఈ ఉత్సవానికి ఠాణకలాన్ పాటు చుట్టుపక్కల ఉన్న గ్రామాలు వివిధ జిల్లాల నుండి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొంటారు. అనంతరం ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. ఈకార్యక్రమంలో గ్రామప్రజలు పాల్గొన్నారు.

## మాభూమి నాకిప్పించండి

**నిజామాబాద్ అర్బన్, ప్రభాతవార్త డిసెంబర్ 7**



నిజామాబాద్ నగరంలోని కంటేశ్వర ప్రాంతంలో గల నా భూమిని నాకు ఇప్పించాలని దళిత నాయకుడు మాజీ కార్పొరేటర్ సహదేవ్ కంటేశ్వర వద్ద ధర్నా నిర్వహించారు కంటేశ్వర్ చౌరస్తాలో ధర్నా చేస్తూ దళితుడైన నా భూమిని కబ్జా చేసుకున్నారని దానిపై తప్పుడు ప్రచారం చేస్తూ ఓ ప్రైవేట్ కళాశాలకు చెందిన ఇద్దరు అడ్వకేట్లు ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు వాస్తవానికి కోర్టు ద్వారా కూడా నాకు న్యాయం జరిగిందని నా భూమిని నాకు అధికారులు కబ్జా ఇప్పించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు మరోవైపు ఎగ్జిబిషన్ సొసైటీ వాళ్ళు నా భూమిలో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసుకొని అక్కడి నుంచి తొలగించడం లేదని ఆరోపించారు గతంలో అధికారుల ముందు కూడా చర్చలు జరిపి వాస్తవాలను బయటపెట్టినట్లు చెప్పారు కానీ ఇంతవరకు ఎగ్జిబిషన్స్ సొసైటీ వారు తొలగించడం లేదని దీనిపై అధికారులు కూడా పట్టించుకోవడంలేదని ఆరోపించారు కంటేశ్వర్ లోని 3/8 సర్వేనెంబర్ లోని రెండు ఎకరాల భూమి తనదైనని అందుకు సంబంధించిన పత్రాలతో ఎక్కడికి బహిరంగ చర్చకు రామన్న వస్తానని ఆయన సవాల్ విసిరారు వాస్తవాలను అధికారులు పట్టించుకోవడంలేదని ఓ ప్రైవేటు పాఠశాల సొసైటీకి మద్దతు ప్రకటిస్తున్నారని అన్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు దళిత సంఘాల ఆధ్వర్యంలో కంటేశ్వర్ వద్ద గంటపాటు ధర్నా నిర్వహించారు.

## ఆయిల్ ఫామ్పై అవగాహన సదస్సు



**మెండోరా ప్రభాత వార్త:**

మండల కేంద్రంలోని సావెల్ గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆయిల్ పామ్ సాగు పైన అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన సదస్సులో రైతులకు ఆయిల్ పామ్ పంట సాగు వల్ల ప్రభుత్వం అందిస్తున్న రాయితీ మరియు ఆయిల్ పామ్ దిగుబడి, ఆయిల్ పామ్ సాగు చేయడంలో ఇతర పంటలతో పోల్చితే వచ్చే లాభాల గురించి వివరించడం జరిగింది. ఆయిల్ పామ్ పంటకి ఉన్న డిమాండ్ ని దృష్టిలో ఉంచుకొని రైతులు ఆయిల్ పామ్ సాగుకి ముందుకు రావాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్, గ్రామ రైతు బంధు కోఆర్డినేటర్ ఇప్పటి శ్రీనివాస్, ఏ ఈ ఓ రాజేశ్వర్, సాయికృష్ణ, అలేఖ్య, గ్రామ రైతులు పాల్గొన్నారు. మొక్కల కోసం దరఖాస్తు చేసుకునే రైతులు ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ పుస్తకం, పట్టాదారు పాసుపుస్తకం లేదా 1 బి కాపీ, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు 2. పైన తెలిపిన నకలు పత్రాలు మరియు డిడి లను సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి ఏ ఈ ఓ ను గాని పంచాయతీ కార్యదర్శి లేదా ఫీల్డ్ అసిస్టెంట్ లను సంప్రదించ గలరని తెలిపారు.

## ఘనంగా దత్త జయంతి వేడుకలు

**నందిపేట, ప్రభాతవార్త**

మండలంలోని దత్తాపూర్ గ్రామంలో దత్త జయంతిని పురస్కరించుకొని ఘనంగా దత్త జయంతి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా శివ దత్తాశ్రమంలో స్వామివారికి అభిషేకాలు యజ్ఞ హెూమాలు సత్యనారాయణ వ్రతము కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది అనంతరం దత్తాత్రేయ స్వామి వారి ఊయల కార్యక్రమం నిర్వహించారు అనంతరం సంతానం లేని వారు ఈ యొక్క ఉయ్యాలను ఊపి కోరికలు కోరుకోవడం జరిగింది కోరిన వారికి కొంగుబంగారంగా నిలిచి కోరికలు తీర్చే దత్తాత్రేయ స్వామి వారి పూజలు విశేషంగా జరిగాయి అనంతరం అన్నదాన కార్యక్రమం అనంతరం సేవా ఊరేగింపు స్వామి వారి పల్లకి సేవ మంగళహారతులు తో కార్యక్రమం ముగించారు ఈ సందర్భంగా ఆశ్రమ భక్తులు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి దత్త జయంతి వేడుకలు ఘనంగా జరపడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో విశేషమైన పూజలు చేయడం జరుగుతుందని గ్రామంలోని భక్తులు అర్ధ మండల దీక్ష 21 రోజులు మారాల్ ధరించి ఆదంబర ఉషం కింద ప్రత్యేక పూజలు నిర్వహించి దత్త జయంతి రోజు దత్త జయంతిని ఘనంగా నిర్వహించడం జరుగుతుందని దత్త భక్తులు మహిళలు యువకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు


**మాక్లూర్, ప్రభాతవార్త, డిసెంబర్ 07**



మాక్లూర్ మండలం చిక్లి గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సు ఉప సర్పంచ్ గుండు రవి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగ ఎంపీవో తోపారం శ్రీనివాస్,ఏపీవో ఓంకార్,మండల వ్యవసాయధికారిని పద్మ రైతులకు ఆయిల్ ఫామ్ గురించి వివరించడం జరిగింది. ఆయిల్ ఫామ్ వల్ల రైతులకు మంచి ఆదాయం వస్తుందని వివరించారు. ఆయిల్ ఫామ్ సాగుకు రైతులు అధిక సంఖ్యలో ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో రాజహాస్, పంచాయతీ సెక్రెటరీ రాజేష్, కారోబారి సాయిలు,రైతులు రంజాన్,కారం నవీన్, శ్రీకాంత్, శ్రీధర్, మదన్, భోజన్న, తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాలకు భారీ సంఖ్యలో టిఆర్ఎస్ శ్రేణులు

**నందిపేట, ప్రభాతవార్త:**




నందిపేట మరియు డొంకేశ్వర్ గ్రామాలకు చెందిన టిఆర్ఎస్ శ్రేణులు జగిత్యాల లో జరిగే ముఖ్యమంత్రి కేసీఆర్ గారి భారీ బహిరంగ సభకు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మచ్చుల సాగర్ జడ్పిటిసి ఎర్రం యమునా ముత్యం మాట్లాడుతూ కెసిఆర్ దర్శనికత ఉన్న నాయకుడని దేశంలోనే తెలంగాణను అన్ని రంగాల్లో ముందుంచే నాయకుడు కేసీఆర్ అని బిజెపి పాలిత రాష్ట్రాలు ఎక్కడా లేని రైతుబంధు దళిత బంధు ఆసరా పెన్షన్ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లాంటి ప్రజలకు ప్రయోజనం చేకూర్చే పథకాలతో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అత్యున్నత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ముందున్నారని ఆర్మూర్ ఎమ్మెల్యే పియుసి చైర్మన్ జీవన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు నందిపేట మరియు డొంకేశ్వర్ మండలాల్లోని అన్ని గ్రామాల నుంచి ప్రజలు జగిత్యాల లో జరిగే ముఖ్యమంత్రి కేసీఆర్ సభకు స్వచ్ఛందంగా తరలి వెళ్లడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచులు కొండూరు ప్రభాకర్ మాయాపూర్ సుభాష్ గౌడ్ నందిపేట ఉపసర్పంచ్ కొత్తూరు భరత్ వార్డ్ మెంబర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సీనియర్ మెన్ హాకీ పోటీలకు తుంపల్లి క్రీడాకారులు

**సిరికొండ, ప్రభాతవార్త**



మండలంలోని తుంపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు నిజామాబాద్ జిల్లా హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి హాకీ పోటీల్లో పాల్గొనేందుకు జిల్లా జట్టును ఎంపిక చేశారని, ఈ జిల్లా జట్టులో తుంపల్లి విద్యార్థులు 5 గురు సెలెక్ట్ అయినట్లు వ్యాయామ ఉపాధ్యాయులు నాగేష్ బుధవారం రోజున ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 16 17 18 తేదీలలో హైదరాబాదులోని జింఖానా మైదానంలో జరిగే రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు నిజాంబాద్ జిల్లా జట్టును ఎంపిక చేశారని, తుంపల్లి క్రీడాకారుల ఐదుగురు మంచి ప్రతిభ కనబరిచి ఎంపిక కావడం పట్ల స్థానిక సర్పంచ్ పల్లె బాలమణి మల్లేష్, ఎంపీటీసీ లింగం మరియు ప్రధానోపాధ్యాయులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, నిజామాబాద్ జిల్లా హాకీ అసోసియేషన్ ప్రెసిడెంట్ విశాఖ గంగారెడ్డి, సెక్రటరీ రమణ, కోశాధికారి సురేందర్, ఉపాధ్యక్షులు విద్యాసాగర్ రెడ్డి క్రీడాకారులను అభినందించారు.


## బాన్సువాడను జిల్లాగా ప్రకటించాలి

**మద్నూర్, ప్రభాతవార్త డిసెంబర్ 07**



కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గ పరిధిలోని మద్నూర్ మండలాన్ని డివిజన్ గా, బాన్సువాడ ను జిల్లాగా ప్రకటించాలని కోరుతూ అఖిలపక్షం నాయకులు, వివిధ సంఘాల నాయకులు బుధవారం మద్నూర్ తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా కేంద్రం జుక్కల్ నియోజకవర్గం మండలాలకు సుమారు 120 కిలోమీటర్లు దూరం ఉంటుందని ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ దరాస్ సురేష్, ఉప సర్పంచ్ విఠల్, తెరాస అధ్యక్షులు సంగమేశ్వర్, సొసైటీ ఛైర్మన్ శ్రీనివాస్ పటేల్, పీఆర్టీయూ అధ్యక్షులు సునీల్, కాంగ్రెస్ నాయకులు సుల్తాన్, బీఎస్పీ నాయకులు రాములు, బీజేపీ నాయకులు కృష్ణ పటేల్, యాదవ్ రావు, డాక్టర్ విజయ్ ఉన్నారు.

## అయ్యప్ప స్వామి ఆరట్టు ఉత్సవం



**పిట్లం, ప్రభాతవార్త**


కామారెడ్డి జిల్లా పిట్లంమండల కేంద్రంలో బుధవారం అయ్యప్ప అరట్టు ఉత్సవం ఘనంగా నిర్వహించారు. భక్తి శ్రద్ధలతో అఖిలాండ బ్రహ్మాండ నాయకుడు అయ్యప్ప స్వామి దేవాలయంలో అర్చనలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం స్వాముల పెటతుల్లి,నృత్యాల మధ్య ఉత్సవ మూర్తులను,మంగళ వాయిద్యాలతో ఊరేగింపు నిర్వహించారు. గ్రామంలోని పుర వీధుల్లో ఊరేగి%శీ%చారు. అక్కడి నుండి గ్రామ శివారులో గల కల్వెర్ వాగులో ఉత్సవ విగ్రహాలకు వేద పండితులు మంత్రోచ్చారణల మధ్య జలాభిషేకం నిర్వహించిన అనంతరం సుందరంగ అలంకరించారు. పుర వీధుల్లో ఊరేగిస్తున్నపుడు మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. మధ్యాహ్నం నాగ్లూరి వజ్రమని రాంరాజ్ దంపతులు స్వాములకు మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షుడు జగదీష్,సీనియర్ మాజీ గురుస్వామి నర్సగౌడ్, భగవాన్ గురు స్వామి, బోడ్ల రాజు గురుస్వామి, సాయి ప్రసాద్ గురుస్వామి, నారాయణ రెడ్డి గురుస్వామి, వేణు మాధవ్ రెడ్డి గురుస్వామి, వీరి శెట్టి గురు స్వామి, అశోక్ గురు స్వామి,గోవింద్ గురు స్వామి, వెంకట్ రెడ్డి, భాస్కర్ యాదవ్,సాయిక్రిష్ణ రెడ్డి,అనిల్ రెడ్డి, స్వాములు పాల్గొన్నారు.



## దత్త జయంతి ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**బిచ్కుంద ప్రభాతవార్త డిసెంబర్ 07**

బిచ్కుంద మండలంలోని కిని మహరాజ్ మట్టం లోని దత్తాత్రేయుని దర్శించుకున్న హనుమంత్ షిండే, ఈ కార్యక్రమంలో ఎంపీపీ అశోక్ పటేల్ జడ్పీటీసీ రాజు శ్రీహరి మండల తెరాస అధ్యక్షుడు వెంకట్రావు దేశాయ్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లికార్జున్ పటేల్ సర్పంచ్ కల్లాలి సర్పంచ్ సంజు పటేల్ చిన్న దడిగి సర్పంచ్ విట్టల్ రెడ్డి సీతారాం పల్లి సర్పంచ్ ఆర్ గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## చెరువులో ఈత కొడుతూ వ్యక్తి మృతి



**బిక్కనూర్, ప్రభాతవార్త:**
చెరువులో ఈత కొడుతూ వ్యక్తి మరణించిన సంఘటన మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు, గ్రామస్తులు, కుటుంబీకులు తెలిపిన ప్రకారం గ్రామానికి చెందిన బాలయ్య (45) సోమవారం చెరువులో స్నానం చేసి బట్టలు పిండుకొని వస్తానని చెప్పి వెళ్లినాడు. చెరువులో ప్రమాదవశాత్తు ఈత కొడుతూ ముళ్ళపొదలకు చిక్కుకొని శ్వాస ఆడక చనిపోయాడు. బుధవారం ఉదయం బాలయ్య మృతదేహం చెరువులో పైకి తేలుతూ కనిపించగా గజా ఈతగాళ్ల సహాయంతో శవాన్ని ఒడ్డుకు చేర్చారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సబ్ ఇన్స్పెక్టర్ ఆనంద్ గౌడ్ తెలిపారు.మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## సహకార సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**బిక్కనూర్, ప్రభాతవార్త:**
మండలంలోని పెద్దమల్లారెడ్డి సహకార సంఘం పరిధిలోని భగిర్థిపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు సెంటర్ ఇన్చార్జిగా పనిచేస్తున్న పోచయ్య అనారోగ్యం కారణంగా మరణించాడు. విషయం తెలుసుకున్న సహకార సంఘం సొసైటీ చైర్మన్ రాజా గౌడ్ సహకార సంఘం తరఫున 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ విఠల్, సొసైటీ డైరెక్టర్లు మంద రాములు,లింగి బాగయ్య, రాజం, పోచయ్య, సీఈఓ మోహన్ గౌడ్,రైతులు,తదితరులు ఉన్నారు.

## అదనపు జేసీ ఆకస్మిక తనిఖీ

**ఎడపల్లి, ప్రభాతవార్త**
గత సోమవారం ప్రజావాణి లో ఎడపల్లి మండలంలో వచ్చిన ఫిర్యాదులపై జిల్లా ఆధనపు జేసీ చంద్రశేఖర్ ఎడపల్లి లో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఠాణనలాన్ శివారులోని అలీ సాగర్ చెరువు పక్కనే ఉన్న అర ఎకరం భూమి అసైన్డ్ భూమి లేదా రికార్డు లో ఏముందో పరిశీలించిన ఆయన అలాగే ఎడపల్లి లో పలు గ్రామాల భూ సమస్యల రెవెన్యూ రికార్డులను పరిశీలించినట్లు తెలిసింది. ఆయనతో పాటు ఎడపల్లి తహసీల్దార్ శేఖర్, డిప్యూటీ తహశీల్దార్ జ్యోతి, ఆర్ ఐ ప్రభు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం



**మెండోరా, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని మెండోరా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వెల్గటూర్, సావెల్,చాకిర్యాల్, కోడిచెర్ల గ్రామాలలో జాతీయ కుష్టువ్యాధి నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మెడికల్ ఆఫీసర్ చంద్రమోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రణవ మాటాడుతూ కుష్టు వ్యాధి లక్షణాలు గల వారికి శరీరంపై పాలిపోయిన తెలుపు, రాగి, ఎరుపు రంగులలో పూర్తిగా స్పర్శ కోల్పోయిన మచ్చలు కలిగి ఉంటాయి.నరములలో నొప్పి,నరములు లావు కావడం. పాదాలు,చేతులు స్పర్శ కోల్పోవడం. శరీరంపై నిగారింపు చిన్నచిన్న కంతులు రావడం వంటి లక్షణాల ద్వారా వ్యాధిగ్రస్తులను కనుగొనవచ్చని అన్నారు. ఈ వ్యాధిని ఎండిటి ద్వారా పూర్తిగా తగ్గించవచ్చని అన్నారు. డిసెంబర్ 6 నుండి డిసెంబర్ 22 వరకు వ్యాధి నిర్మూలన దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రమోహన్, హెల్త్ సూపర్వైజర్ భీమన్న, పిహెచ్ సి విజయలక్ష్మి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**బిక్కనూర్, ప్రభాతవార్త:**
మండలంలోని భగిర్తిపల్లి గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ కార్యకర్త పోచయ్య పసిరికల వ్యాధితో శుక్రవారం హైదరాబాద్ గాంధీ ఆస్పత్రిలో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న బిజెపి పార్టీ కామారెడ్డి నియోజకవర్గ అసెంబ్లీ ఇంఛార్జ్ కాటిపల్లి వెంకట రమణ రెడ్డి అంత్యక్రియలకు కార్యకర్త అంత్యక్రియలకు ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మండల బిజెపి నాయకులకు పంపించగా వారు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి యాదగిరి గౌడ్, పట్టణ అధ్యక్షుడు నర్సింలు,రామేశ్వర్ పల్లి గ్రామ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి,కార్యకర్తలు,తదితరులు ఉన్నారు.



# తిప్పాపూర్‌లో బెల్టు షాపుల మూసివేత

## గామస్తుల నిర్ణయం

**బిక్కనూర్, ప్రభాతవార్త:**
మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో మద్యం విక్రయిస్తే 10వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని గ్రామ పంచాయతీ పాలకవర్గం అఖిలపక్షం ఆధ్వర్యంలో తీర్మానించారు. బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో జరిగిన సమావేశంలో సర్పంచ్ శ్యామయ్య, ఎంపిటిసి సాయిరెడ్డి, అఖిలపక్ష నేతల సమక్షంలో మాట్లాడుతూ మద్యం కారణంగా చాలీచాలని జీతాలతో జీవిస్తున్న కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, కుటుంబాలలో తరచూ గొడవల కారణంగా గ్రామంలో మద్యం విక్రయాలను నిషేధించడం జరిగిందన్నారు. ఎవరైనా నిబంధనలను అతిక్రమించి మద్యం విక్రయిస్తే 10 వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు. గ్రామ పెద్దలు, పాలకవర్గం,



అఖిలపక్ష నాయకులు మద్యం నిషేధాన్ని తీర్మానం చేసి సర్పంచ్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు వెంకట్ రెడ్డి, భీమ్ రెడ్డి,బాపు రెడ్డి, అంజాగౌడ్, రాము గౌడ్, రాజశేఖర్‌రెడ్డి, రాజయ్య, సిద్ధ రాములు, వార్డు సభ్యులు, తదితరులు ఉన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి ఆరట్టు పల్లకి సేవ





**ఎర్గట్ల ప్రభాతవార్త డిసెంబర్ 07 :**
మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయం ఆధ్వర్యంలో బుధవారం గ్రామంలో ఆరట్టు పల్లకి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గురు స్వామి వినోద్, మగ్గిడి వెంకటేష్ మాట్లాడుతూ... గ్రామంలో వీధి వీధిలో ఉత్సవమూర్తి అయ్యప్పను ఊరేగింపుగా (ఆరట్టు పల్లకి సేవ) కార్యక్రమం నిర్వహించరు. ఈనెల 25 తేదీన అయ్యప్ప స్వామి దేవాలయంలో పడిపూజ అన్నదాన సత్రము నిర్వహించడం జరుగుతుంది. అయ్యప్ప స్వామి భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అయ్యప్ప స్వాములు, భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సామాజిక సేవకుడికి ప్రభుత్వ గుర్తింపు ఏది..?

## ఇప్పటి వరకు వివిధ కార్యక్రమాల కోసం 25లక్షల వరకు విరాళాలు

**నందిపేట్, ప్రభాతవార్త**
చదువుకోకున్న చుట్టుపక్కల వారికి సహాయం చేయాలని మనసున్న మహారాజు. ఎవరికి ఏ ఇబ్బంది వచ్చినా గుర్తు వచ్చే పెరు మన్నూర్ భూమేష్ నందిపేట్ మండల కెద్రానికి చెందిన భూమేష్ (50)గత కొన్ని ఏళ్లుగా కులాలకు,మతాలకు అతీతంగా సహాయం చేస్తూ అందరి మన్ననలు పొందుతున్నాడు. మండలంలోని పునర్నిర్మాణం అవుతున్న ప్రతి ఆలయానికి 5వేల నుంచి 50వేల రూపాయలు ఇవ్వడం జరిగింది.మతాలకు అతీతంగా దర్గాల దగ్గర, ఆలయాల దగ్గర అన్నదానం కోసం బియ్యం ఇవ్వడం జరుగుతుంది. కరోన కష్ట సమయంలో 200మంది ఉపాధ్యాయులకు 2వేల రూపాయల నిత్యావసర సరుకులు పంపిణి చేశాడు. లాక్కంపల్లి సాగర్ తో కలిసి నిజామాబాద్ లో ఉపాధి లేని ఉపద్యాయురాలుకు కుట్టుమిషన్ ఇచ్చరు.సాంస్కృతిక కార్యక్రమాలలో గెలుపొందిన వారికి నగదు పారితోషకం తో సన్మానించడం.కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నరూ అని సామాజిక మాధ్యమాల్లో తెలుసుకొని 20మందికి 5వేల చొప్పున ఇంటికి వెళ్లి ఇవ్వడం జరిగింది. కంఠం లో వింత వ్యాధితో బాధపడుతున్న చిన్నారి కి తక్షణమే20వేల రూపాయలు ఇవ్వడం జరిగింది.నిరుపేదలు ఎవరు చనిపోయిన



వారి అంతిమ యాత్ర కోసం స్వర్గ రథ వాహనం కొనుగోలు చేసి ఇవ్వడం జరిగింది. ఇలా ప్రతి సామాజిక కార్యక్రమంలో తన వంతు భాగస్వామ్యం ఉంటుంది ఇలా ఎందుకు డబ్బులు ఇవ్వడం అని ఎవరు అయిన అడిగితే ఉన్నదంట్లో ఇతరులకు సేవ చేయడం వల్ల ఎంతో ఆనందంగా ఉంటుంది అని అంటాడు.మన్నూర్ భూమేష్ కి ప్రభుత్వం గుర్తింపు ఇచ్చి అవార్డ్ ఇవ్వడం వల్ల ఇతరులు కూడా ఇలాంటి కార్యక్రమాలు చేస్తారు అని సామాన్య ప్రజలు అనుకుంటున్నారూ.

# సద్గురు బండాయప్ప స్వామి పుణ్యతిథి మహోత్సవం

**బిచ్కుంద, ప్రభాతవార్త డిసెంబర్ 07**
కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో అతి ప్రాచీనమైన బసవలింగప్ప సంస్థాన్ మఠంలో బండయ్యప్ప స్వామి పుణ్యతితి మహోత్సవం బుధవారం నాడు శ్రీ. ష. బ్ర.108 సద్గురు సోమలింగ శివచర్య మహాస్వామీజీ గారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ప్రారంభమైనది, ఉదయం 5 గంటలకు సుప్రభాతం,7 గంటలకు ద్వాజారోహనం, మధ్యాహ్నం వేదం విద్యార్థుల వైదిక మంత్రములచే భక్తులు పెద్ద ఎత్తున బండయప్ప స్వామి మఠాధిపతి శ్రీశ్రీ శ్రీ 108 సద్గురు సోమలింగ శివాచార్య మహారాజ్ స్వామి వారి దర్శనము తీసుకున్నారు. బండాయప్ప స్వామి వారి సమాధికి ఇక్కడి భక్తులే కాకుండా సరిహద్దు ప్రాంతలైన మహారాష్ట్ర, కర్ణాటక ప్రాంతాల నుండి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి సమాధికి రుద్రాభిషేకం మరియు లక్ష బిల్వర్చనలు, మంగళ హరతులతో, దూప దీప నైవేద్యాలతో ఎంతో భక్తి శ్రద్దలతో నియమ నిష్ఠలతో స్వామి వారి సమాధి మరియు శ్రీ. ష. బ్ర.108 సద్గురు సోమలింగ శివచర్య మహాస్వామీజీ గారి దర్శనం చేసు కున్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు ఎంపీపీ అశోక్ పటేల్



జడ్పిటిసి భారతి రాజు మండల టిఆర్ఎస్ అధ్యక్షులు వెంకట రావు దేశాయ్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లికార్జున్ పటేల్ సీతా రాంపల్లి సర్పంచ్ గంగారెడ్డి కల్లాలి సర్పంచ్ సరస్వతి సంజు పటేల్ చిన్న దడిగి సర్పంచ్ అనిత విట్టల్ రెడ్డి బిచ్కుంద ఎంపీటీసీ చంద్రకళ డాక్టర్ రాజు కల్లాలి విట్టల్ పటేల్ మరియు పార్టీలకు అతీతంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలపై పోరాడాలి

**బోధన్,డిసెంబర్07 ప్రభాతవార్త :**
కార్మికుల సమస్యలపై పోరాడి, వారి హక్కులను కాపాడాలని ఇఫ్టూ ప్రతినిధి బోధన్ ఇఫ్టూ ప్రతినిధి వరదయ్య పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని ఇఫ్టూ కార్యాలయంలో బోధన్ ఏరియా మొదటి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్ట వరదయ్య మాట్లాడుతూ ఎనిమిదేళ్ళ మోడీ పాలనలో కార్మికులు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారని, 42కార్మిక చట్టాలను, నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి, తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను, ప్రైవేట్ పరం చేసి అనేక మంది కార్మికులకు ఉపాధి లేకుండా చేశారని ఆగ్రహించారు. కార్మికులకు ఉద్యోగ, ఉపాధి భద్రత కల్పించలేదని, కనీస వేతన చట్టం నేటికీ అమలుపరచట్లేదని విమర్శించారు. నిత్యావసర సరుకుల ధరలు పెంచి, పేద ప్రజలపై భారం మోపుతున్నారని ఆగ్రహించారు. నిజాం చక్కర కర్మాగారాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని నడపాలని, కార్మికులకు లే ఆఫ్ వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. 40 సంవత్సరాలుగా ఇఫ్టూ సంఘం కార్మికుల గురించి రాజీలేని పోరాటాలు చేస్తుందని కొనియాడారు. అనంతరం ఇఫ్టూ బోధన్ ఏరియా కమిటీని ఎన్నుకోవడం జరిగింది. బోధన్ ఏరియా అధ్యక్షుడు గా రాజ్ కుమార్, ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గా సురేష్, సహాయ కార్యదర్శిగా సాయాగౌడ్, కోశాధికారిగా సాయిలు, సభ్యులు గా టీ.సాయిలు, నారాయణ, జగదీష్, శంకర్ గౌడ్, ఫయాజ్, అమర్, శ్రీనివాస్ గౌడ్ లను ఎన్నుకున్నారు.

## ఘనంగా దత్తాత్రేయ జయంతి వేడుకలు

**ఆర్మూర్ ప్రతినిధి ప్రభాతవార్త**
సోమవారం నాడు దత్త జయంతి సందర్భంగా నిజామాబాద్ నగరంలోని అయ్యప్ప స్వామి వారి దేవాలయంలో గల దత్తాత్రేయ స్వామివారి ఆలయంలో నిజామాబాద్ నగరానికి చెందిన భక్తులతో కలసి వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు బుస్సాపూర్ శంకర్ ప్రత్యేక పూజలు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు పడుతున్న కష్టాలు చూసి , రాష్ట్రంలో రాజన్న సంక్షేమ పాలన , మాట మీద నిలబడే ప్రభుత్వం తేవడానికి పోరాడుతున్న వైయస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైయస్ షర్మిలమ్మ అతి త్వరలో దత్తాత్రేయ స్వామి వారి దీవేనాలతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అవ్వాలని కోరుకున్నట్టు తెలిపారు.నిజామాబాద్ జిల్లా ప్రజలంతా స్వామివారి దివేనాలతో సంతోషంగా ఉండాలని అన్నారు.

## డీసీఎం వ్యాను నుండి డీజిల్, బ్యాటరీ చోరీ

**బిక్కనూర్, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోస్థానిక బస్టాండ్ ఆవరణలో నిలిపి ఉంచిన డీసీఎం వ్యాన్ నుండి 45 లీటర్ల డీజిల్ తో పాటు బ్యాటరీని, గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించాలని డీసీఎం వ్యాన్ యజమాని సంతోష్ తెలిపారు.ఉదయం కిరాయి ఉందని బస్టాండ్ సమీపంలో పార్కింగ్‌లో ఉంచగా తెల్లవారుజామున దుండగులు డీసీఎం వ్యాన్‌లో నుండి బ్యాటరీ,డీజిల్ ను దొంగలించారని,ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దొంగలించిన వ్యక్తులను పట్టుకుని తమకు న్యాయం చేయాలని సంతోష్ కోరారు.సీసీ కెమెరాలు ఎక్కడ కూడా లేని కారణంగా చోరీ జరిగిందని,సీసీ కెమెరాలు ఉంటే దొంగలించె వారిని పట్టుకునేందుకువీలుంటుందనిస్థానికులు ఆరోపించారు.

## నిందితులను రిమాండ్‌కి తరలింపు

**సిరికొండ, ప్రభాతవార్త**
నవంబరు నెల 21వ తేదీన మండలంలోని తాటిపల్లి గ్రామానికి చెందిన మాలవత్ సురేష్ పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకోవడంతో వారి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.అందులో భాగంగా బుధవారం రోజున నేరస్తులైన మలావత్ ప్రవళిక, భూక్య లింబ,భూక్య లక్ష్మీబాయి, అజ్మీర రాజు, భూక్య విజయ్ లను బంగి తాండా వద్ద అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు స్థానిక ఎస్సై నర్సింలు తెలిపారు.

## మాజీ ఎమ్మెల్సీని సన్మానించిన సరిపల్లి తండావాసులు

**సిరికొండ, ప్రభాతవార్త**
మండలంలోని సరిపల్లి తాండ గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మించి సంవత్సర కాలం గడుస్తున్న జగదంబ మాత, సేవలాల్ మహారాజుల గుడి మొదటి వార్షికోత్సవానికి మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కావడంతో, ఆయనను స్థానిక సర్పంచ్ వసంత చందర్ నాయక్ బుధవారం రోజున ఆలయంలో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ గా ఉన్నప్పుడు, తమకు ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాడని, వారికి ఎల్లవేళల మా తండావాసులు రుణపడి ఉంటారని ఆమె అన్నారు. ఈయన వెంట బండారి నరేష్ ,పీరు నాయక్ తదితరులు ఉన్నారు.



## ఘనంగా దత్త జయంతి

**మెండోరా ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని పోచంపాడ్ గ్రామంలో గల దత్త సాయి మందిరంలో దత్తాత్రేయ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకుడు అవధానుల మహాదేవ్ వారి ధర్మపత్ని లత మహాదేవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భగవంతునికి భక్తిశ్రద్ధలతో పూజలునిర్వహించి నైవేద్యాలు సమర్పించారు.

## ఘనంగా దత్తాత్రేయ జయంతి

**ప్రభాతవార్త రుద్రూర్**
రుద్రూర్ మండల కేంద్రములోని సులేమాన్ నగర్ గ్రామంలో ఉన్న స్వయంభూ భశ్వేశ్వర ఆలయం (గైనిగుట్ట) లో శ్రీ దత్తాత్రేయ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటల 15 నిమిషాలకు స్వామివారికి రుద్రాభిషేకాలు దత్తాత్రేయ అష్టోత్తర శతనామావళి పటణం మరియు స్వామివారికి బారసాల కార్యక్రమాన్ని భక్తుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క దత్తాత్రేయ ఉత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో పూజారి పరమేష్ మహారాజ్ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బయో సైన్స్ ఉపాధ్యాయునికి సన్మానం

**ఎర్గట్ల ప్రభాతవార్త డిసెంబర్ 07 :**
ఎర్గట్ల జడ్పీహెచ్ఎస్ పాఠశాల నుండి నిజామాబాద్ లో 5,6 తేదీలలో జరిగిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో బయోసైన్స్ ఉపాధ్యాయుడు సూర్య ప్రకాష్ ఎగ్జిబిట్స్ లో పాల్గొనడం జరిగింది. (సిపిఆర్) సైన్స్ ఎగ్జిబిట్ ను తీసుకువెళ్లి హార్ట్ ఎటాక్ వచ్చినప్పుడు ఎలా నివారించాలి అనే విషయాన్ని ప్రాజెక్టు ద్వారా వివరించడం జరిగింది. ఈ ప్రాజెక్టులో ఉత్తమ ప్రాజెక్టు ఉపాధ్యాయులుగా సూర్య ప్రకాష్ ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా ఎర్గట్ల పాఠశాలలో బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించి అభినందించారు.

## మరోసారి మోసపోవటానికి సిద్ధంగా లేం

**ఎడపల్లి, ప్రభాతవార్త**
పాలక పార్టీల నాయకులు ఇప్పుడొచ్చే ఎన్నికల్లో బీడీ కార్మికులు మాకు ఓట్లేస్తేనే గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని కల్లబొల్లి మాటలు చెబుతున్నారని, కార్మికులు వారికి ఓట్లు వేసి మరోసారి మోస పోవటానికి సిద్ధంగా లేరని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టీ యూ) జిల్లా ఉపాధ్యక్షులు బి. మల్లేష్ అన్నారు. ఎడపల్లి మండలం కుర్నాపల్లి గ్రామంలో జరిగిన బీడీ కార్మికుల సమావేశంలో బి.మల్లేష్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో బీడీ కార్మికులకు పాలక పార్టీలు ఇచ్చిన హామీలను నెరవేరిస్తే మాత్రమే ఓట్లు వేస్తారని లేకుంటేపాలక పార్టీల ప్రజాప్రతినిధులను ప్రశ్నిస్తారని తెలిపారు. 2018 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చి, ఓట్లు అడగటానికి రావాలని బి. మల్లేష్ డిమాండ్ చేశారు. 10వ తేదీన నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న సర్వోత్సవ సభలకు బీడీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనే విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీడీ కమిషన్ దారుల సంఘం నాయకులు ప్రకాష్, మరియు బీడీ కార్మికులు లక్ష్మి,సావిత్రి,సునంద, అనసూయ, గంగమని తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దత్త జయంతి ఉత్సవాలు

**మద్నూర్ ప్రభాతవార్త**
కామారెడ్డి జిల్లా డోంగ్లి మండల కేంద్రంలోని కుర్ల గ్రామంలో ఆత్మానంద ఆశ్రమంలో దత్త జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ప్రతి ఏటా తరలివచ్చే భక్తుల కన్నా ఈ సంవత్సరం అధికంగా తరలివచ్చి స్వామి వారి దర్శనం చేసుకున్నారని శ్రీ విట్టల స్వామి తెలిపారు. భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని తమ తమ మొక్కులను చెల్లించుకున్నారు. బుధవారం ఉదయం నుండి భక్తుల సమక్షంలో అభిషేకం, పూజలు, 12 గంటలకు దత్త జయంతి కార్యక్రమం నిర్వహించిన అనంతరం భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమానికి కుర్ల గ్రామ ప్రజల బంధువులు, పెద్దలు, పిల్లలు, పెద్ద ఎత్తున మహిళలు మరియు చుట్టుప్రక్క గ్రామాల భక్తులు ఈ వేడుకకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. దత్త జయంతి సందర్భంగా శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి ఖతగాం మత సంస్థాన్ గారు ప్రవచన కార్యక్రమంలో ప్రజలందరూ భక్తి తో పాటు మంచి మార్గాన్ని ఎంచుకోవాలని తెలిపారు. సాయంత్రం 6 గంటల నుండి గ్రామ వీధుల గుండా మహిళలందరూ అందరు కలిసి కోలాటం ఆడుతూ భక్తి పాటలతో స్వామివారి పల్లకి ఊరేగింపును వైభవంగా జరిపారు. శ్రీ విట్టల స్వామి సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గ్రామ ప్రజలకు, శిష్య బృందానికి, భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీరామసాగర్ ప్రాజెక్టుపై అక్టోపస్ మాక్ డ్రిల్

**మెండోరా ప్రభాతవార్త :**
మండల కేంద్రంలోని శ్రీరామసాగర్ ప్రాజెక్టు పై బుధవారం ఆక్టోపస్ మాక్ డ్రిల్ నిర్వహించినట్లు మెండోరా ఎస్సై జి శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఉగ్రవాద దాడులు జరిగితే డ్యామ్ ని రక్షించడం తోపాటు పర్యాటకులను సురక్షితంగా రక్షించే విధానాన్ని హైదరాబాద్ ఆక్టోపస్ ఏ ఎస్ పి చేబ్రోలు లక్ష్మీనారాయణ, డి.ఎస్.పి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో వచ్చిన సుమారు 50 మంది బృందం మ్యాక్ డ్రిల్ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆర్మూర్ ఏసీపీ అర్. ప్రభాకర్ రావు, ఆర్మూర్ రూరల్ సీఐ బి. గోవర్ధన్ రెడ్డి బాల్కొండ ఎస్సై గోపీ, ఏ ఆర్ ఐ శేఖర్ స్థానిక పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు ప్రత్యేక కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**నిజామాబాద్, ప్రభాతవార్త**
అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలనే కృత నిశ్చయంతో భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నేటితో (గురువారం) ముగియనుందని కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ నిర్ణీత గడువు ముగిసే లోపు ఓటరు జాబితాలో తప్పనిసరిగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. బుధవారం సెల్ కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సంబంధిత అధికారులతో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇప్పటికే జిల్లాలో కొత్తగా ఓటర్ల నమోదు కోసం గత నవంబర్ 01 వ తేదీ నుంచి ఇప్పటివరకు 27,154 దరఖాస్తులు వచ్చాయని వివరించారు. ఇంకనూ మిగిలిపోయిన వారు ఎవరైనా ఉంటే వెంటనే ఎన్రోల్ చేసుకోవాలని సూచించారు. సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అతి కీలకమైన ఓటు హక్కును పొందడంలో ఎంతమాత్రం నిర్లక్ష్యం చేయరాదని హితవు పలికారు. ఓటరు జాబితాలో పేర్ల నమోదు కొరకు ఫారం-6, ఏవైనా మార్పులు చేర్పులతోపాటు బదలాయింపు కోసం నిర్ణీత ఫారం-8 పూరించి సరి చేసుకోవాలని, వోటరు జాబితా నుండి తొలగించుటకు ఫారం-7 అందించాలని కలెక్టర్ సూచించారు. ఓటరు ప్రత్యేక నమోదులో భాగంగా ఇప్పటివరకు మార్పులు-చేర్పులకు సంబంధించి 5,030 దరఖాస్తులు సమర్పించారని జిల్లా పాలనాధికారి వివరించారు.